# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 24 .08.2017

## <u>విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నకిలీ ప్రకటనలతో</u>

## <u>మోసగించే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి</u>

ఈ మధ్య కాలంలో కువైట్ దేశంలోని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ (ఎం.ఓ.హెచ్) మరియు కువైట్ ఆయిల్ కంపెనీ (కె.ఓ.సి.) నందు ఆకర్షణీయమైన జీతంతో కూడిన నర్సు ఉద్యోగాలు ఉన్నాయని, ఆసక్తి, అర్హత కలిగిన వ్యక్తులు వెంటనే వారి పూర్తి వివరాలు మరియు విద్యార్హత, ఇతర ధృవపత్రాలను **MOH**లో ఉద్యోగం కొరకు-**m.nursinghra@gmail.com** మరియు **marsnurses@gmail.com** లకు మరియు **KOC**లో ఉద్యోగం కొరకు **koe.nursing@gmail.com** లకు పంపాల్సిందిగా గుర్తుతెలియని వ్యక్తులు సోషల్ మీడియా ద్వారా **''D.MOH AND D.KOC''** మరియు **''KUWAIT MOH-2017''** పేరుతో చట్టవ్యతిరేక నకిలీ ప్రకటనలతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి రావడం జరిగింది.

ఇటువంటి చట్టవ్యతిరేక నకిలీ ప్రకటనల ద్వారా ప్రజలను మోసగించి, డబ్బులు కాజేయడానికి ప్రయత్నించే ముఠాల కార్యకలాపాల ద్వారా మోసపోకుండా విజయవాడ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తున్నాము. మీరు గానీ మీ చుట్టు ప్రక్కల వారు, మీ స్నేహితులు, మీ బంధువులు గాని ఇటువంటి మోసపూరిత వలలో చిక్కుకుని ఇబ్బందులు పడవద్దని తెలియజేస్తున్నాము.

-- xx --